# సీఎంఆర్ న్యాయ విద్యార్థుల ఆధ్వర్యంలో

# అక్షరాస్యతా దినోత్సవం

**బెంగళూరు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి):** సామాజిక, సముదాయ అభివృద్ధిలో అక్షరాస్యత ప్రాధాన్యతను వివరిస్తూ సీఎంఆర్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ విద్యార్థులు బుధవారం ప్రత్యేక జాగృతి కార్యక్రమం నిర్వహించారు. ఇదే సందర్భంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరిపారు. 'లిటరసీ ఫర్ ఎ హ్యూమన్ ఎంటర్డ్ రికవరి న్యారోవింగ్ ది డిజిటల్ డివైడ్ అనే నినాదాన్ని యునెస్కో ప్రకటించిన సంగతి విదితమే. వ్యక్తి, సమాజాన్ని బలోపేతం చేసేందుకు అక్షరాస్యత చాలా అవసరమని చాటి చెబుతూ ఆన్‌లైన్ ద్వారా ఇంటింటికి ఈ థీమ్‌ను చేరవేస్తూ స్కూల్ ఆఫ్ లీడల్ స్డడీస్ విద్యార్థులు చేపట్టిన కార్యక్రమానికి అనూహ్యస్పందన లభించింది. ప్రస్తుతం విద్యార్జనకు డిజిటల్ ప్లాట్‌పాం చాలా చక్కటి వేదికగా ఉండటంతో ఆన్‌లైన్ ద్వారానే జాగృతి చేపట్టినట్లు నగరంలో బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే సందర్భంగా కోవిడ్ నియంత్రణకోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా విద్యార్థులు ప్రజలను జాగృత పరిచారు. పలురకాల వినూత్న బోధనా విధానాల ద్వారా విద్యార్థులను బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు బాగా దోహదపడతాయని సిఎంఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ ఉప ప్రిన్సిపాల్ డా.వి.జి.ప్రాణేశ్వరన్ ప్రకటనలో తెలిపారు.